05ATP12_05ATP12.qxd 13-04-2025 AM 12:03 Page 1



## కన్నులపండువగా శ్రీరంగనాథస్వామి కళ్యాణోత్సవం

- వైభవంగా స్వామివారి రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కళ్యాణోత్సవం శనివారం కన్నులపండువగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం మంగళవాయిద్యాల నడుమ, సుగంధపుష్పాలతో శాస్త్రోక్తంగా వేదపండితులు యోగానందశర్మ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. హాజరైన భక్తులకు ఆలూరులో, ఆలూరుకోనలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. సాయంత్రం స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదట ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహంచారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి రథంపై వుంచి వేలాది భక్తుల నడుమ రథోత్సవాన్ని నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు, పెద్దలు, వృద్ధులు రథం లాగేందుకు ముందుకు వచ్చారు. ఉత్సవానికి హాజరైన వారు రథంపై పూలు చల్లుతూ శ్రీరంగనాథస్వామి గోవిందా అంటూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గోవిందనామస్మరణతో వీధులు మారుమ్రోగాయి. ఎండవేడిమి నుండి భక్తులకు ఇబ్బంది కలగకుండా కోనలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామ పెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది కాశీ, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన తినుబండారాలు, గాజుల అంగళ్లు భక్తులతో కిటకిటలాడాయి.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

**యాడికి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఈ నెల 15,16,17 తేదీల్లో తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో జరిగే రైతు సంఘ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డిలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు భవనంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఉద్యానవన పండ్ల తోటలు, రైతు పెట్టుబడి సాయంపై, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు వేసిన ప్రతి పంటకు బోనస్ ఇస్తూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, (పండ్ల తోటలకు) ఒక ఎకరానికి లక్ష రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని రైతు మహాసభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. కావునా పెద్దఎత్తున రైతులు ఈ జాతీయ మహాసభలను హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటయ్య, సూర్యనారాయణ, గరిడి శివన్న, రామయ్య, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి బండారు రాఘవ పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు



శ్రీవాసవిమాతకు పూజలు నిర్వహించిన దృశ్యం, పూజల్లో పాల్గొన్న మహిళలు

**యాడికి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం చైత్రమాస పౌర్ణమి సందర్భంగా శ్రీసత్యనారాయణస్వామి వ్రతము నిర్వహించారు. ప్రతి నెలా పౌర్ణమి రోజు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాడికి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం



ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

**అమడగూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్ ఫలితాల్లో అమడగూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇందులో భాగంగా ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో విద్యార్థులు 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. 49 మందికి గాను 47 మంది పాసయ్యారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. 85 మందికి గాను 64 మంది పాసయ్యారు. తుమ్మల గ్రామానికి చెందిన నూర్‌మహమ్మద్ ఎంపిసి గ్రూప్‌లో 940/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. అదే గ్రామానికి చెందిన సమీర్ బైపిసి గ్రూప్‌లో 937/1000 మార్కులతో ద్వితీయ స్థానం, టి.కుంట్లపల్లికి చెందిన సబిహా బైపిసి గ్రూప్‌లో 906/1000 మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించింది. ఇంటర్ ఫలితాల్లో సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమడగూరు ప్రభుత్వ కళాశాల అగ్రగామిగా నిలిచింది. ఈ ఫలితాలు సాధనలో అధ్యాపకులు విద్యార్థులపై చూపిన చొరవ, సమిష్టి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా భారీగా హిందూ ఐక్యతా ర్యాలీ

- కాషాయమయమైన తాడిపత్రి - వేలాదిగా తరలివచ్చిన హిందువులు
-ర్యాలీని ప్రారంభించిన ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి పార్థసారథి



పెద్దఎత్తున బైకు ర్యాలీలో పాల్గొన్న దృశ్యం







బైకుర్యాలీలో పాల్గొన్న మహిళలు, ప్రసంగిస్తున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి పార్థసారథి

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం తాడిపత్రి పట్టణంలో జైశ్రీరామ్ భక్త మండలి ఆధ్వర్యంలో హిందువుల ఐక్యత ఉట్టిపడేలా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హనుమాన్ విగ్రహం, శ్రీరాముని విగ్రహాలు ఆకర్షణీయంగా నిలిచాయి. స్వామివారి విగ్రహాలకు పురవీధుల్లోని భక్తులు అడుగడుగునా స్వామివారి విగ్రహాలకు పూజలు చేశారు. ఈ ర్యాలీకి వేలాదిమంది హిందువులు కాషాయ జెండా చేతపట్టి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ ప్రారంభోత్సవానికి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి విగ్రహానికి పూజ చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ యల్లనూరు రోడ్డులోని విజయలక్ష్మి థియేటర్ వద్ద వున్న శ్రీవిజయచౌడేశ్వరి దేవాలయం నుండి ప్రారంభమై యల్లనూరు రోడ్డు సర్కిల్, పుట్లూరు రోడ్డు సర్కిల్, సిబి రోడ్డు మీదుగా, అశోక్‌పిల్లర్ సర్కిల్, హనుమాన్ విగ్రహం, మెయిన్ బజార్ మీదుగా నవరంగ టాకీస్ రోడ్డు, శ్రీచింతల వేంకటరమణస్వామి దేవస్థానం నుండి గాంధీకట్ట వద్దకు చేరుకుంది. ర్యాలీ అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగసభలో ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ హిందువులంతా ఐక్యమవాల్సిన సమయం ఆసన్నమైందని హిందువులకు ఏమైనా సమస్య ఎదురైతే సమస్య తీర్చేందుకు ముందుంటానన్నారు. హిందూ దేవాలయాల జోలికి హిందూ సంఘాల జోలికి రావాలంటే ఆలోచించేలా హిందువులంతా తయారు కావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో హిందూ హక్కుల కోసం గళ మెత్తుతున్నామని ప్రభుత్వాలు మారినా 80 శాతం వున్న హిందువుల హక్కుల కోసం పాటుపడాల్సిందేనన్నారు. హిందువుల హక్కుల కోసం నిత్యం పోరాటం చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ సంఘ్ పరివార్ అండగా వుంటుందని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఏది జరిగిన హిందువులపై నెట్టే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కడప చిన్మయ మిషన్ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ స్వామి చురియానంద సరస్వతిస్వామిజీ, శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు సుగుణ కరుణాకర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, కర్నూలు జిల్లా ఇంచార్జ్ అంకాల్‌రెడ్డి, జైశ్రీరామ్ భక్తమండలి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ, రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, గంగాధర్, కుల్లూరు శేషఫణి, నారాయణస్వామి, గంగరాజు, హనుమంత్‌రెడ్డి, అఖిల్, విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్, హిందూ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన దుర్గాభవాని

**యాడికి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



దుర్గాభవాని

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని కస్తూరిబాగాంధీ బాలికల కళాశాలలో విద్యనభ్యసించే దుర్గాభవాని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 967 మార్కులు సాధించి విశేష ప్రతిభను చాటుకుంది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో శైలజ 464 మార్కులతో తన ప్రతిభను చాటుకుంది. కస్తూరి బాగాంధీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 35 మంది విద్యార్థినిలకు గాను 31 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 6 మంది విద్యార్థినిలకు 6 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేక అధికారి నిర్మల, మండల విద్యాధికారి కాశెప్పలు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణం



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

పట్టణంలోని రజకవీధిలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వీధిలోని వారు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో బెల్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ఎండి ఏటూరు చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తదులు పాల్గొన్నారు.

## తప్పుడు కేసులు ఎత్తివేయాలి



సిఐ సాయిప్రసాద్‌కు వినతిపత్రం అందచేస్తున్న విలేకరులు

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ప్రజా గళాన్ని వినిపించే పత్రికా విలేకరులపై కేసులు బనాయించడం సరైందికాదని తాడిపత్రి నియోజకవర్గ విలేఖరులు నినదించారు. శనివారం తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్లో సిఐ సాయిప్రసాద్‌కు విలేకరులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ పత్రికా ఎడిటర్‌తో పాటు మరో ఆరు మంది విలేకరులపై కేసులు నమోదు చేయడం పత్రికాస్వేచ్ఛకు సంకెళ్లు వేయడమే అన్నారు.

విలేకరులపై కేసులు ఎత్తివేసి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని వారు కోరారు. ప్రచురితమైన వార్తల్లో నిజానిజాలు దర్యాప్తు ద్వారా పోలీసులు బయటపెట్టాలే తప్ప విలేకరులపై కేసులు నమోదు చేయడం తగదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ విలేఖరులు మధుకుమార్, చంద్రమోహన్ రెడ్డి, చంద్రశేఖర్, సూర్యనారాయణ, ఆరోగ్యనాథ్, శ్రీధర్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లా ఫస్ట్ సాధించిన సాయిసిద్ధార్థ కళాశాల విద్యార్థులు







ఏ.మహేక్‌సుల్తానా, ఎం.సానియా, సి.సఫియాసిద్ధిక

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తాడిపత్రి పట్టణంలోని సాయిసిద్ధార్థ కళాశాల విద్యార్థులు జిల్లా ఫస్ట్ సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇందులో భాగంగా ఇంటర్మీడియట్ ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో ఏ.మెహక్‌సుల్తానా 992/1000 మార్కులతో జిల్లా ఫస్ట్ సాధించింది. అలాగే జి.వాత్సల్య 988/1000 మార్కులో టౌన్ సెకండ్, ఎం.పల్లవి 987/1000, కె.శ్రీచరణ్ 987/1000 మార్కులతో టౌన్ థర్డ్ వచ్చారు. అలాగే బైపిసి విభాగంలో ఎం.సానియా 988/1000 మార్కులతో జిల్లా ఫస్ట్ రాగా కె.భువనేశ్వరి 984/1000 మార్కులతో టౌన్ సెకండ్, ఎం.జబేఫాతిమా 982/1000 మార్కులతో టౌన్ థర్డ్ సాధించింది. అలాగే సిఇసి విభాగంలో సి.సఫియా సిద్ధిక 971/1000 మార్కులతో జిల్లా ఫస్ట్ రాగా జి.అంజు 957/1000 మార్కులతో టౌన్ సెకండ్, వై.ప్రసన్న 953/1000 మార్కులతో టౌన్ థర్డ్ వచ్చింది. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి విభాగంలో పివిఎన్ శ్రీనిధి 465, పి.సానియా 465, ఏ.ముబాషీర 465, ఎం.కైఫ్ 465 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు. బైపిసి విభాగంలో కె.హాసిని 432 మార్కులతో టౌన్ ఫస్ట్, ఎస్.అయేషా ఫరహాన 430 మార్కులతో టౌన్ సెకండ్, ఎస్.షమ్ము 428 మార్కులతో టౌన్ థర్డ్ వచ్చారు. అలాగే సిఇసి విభాగంలో కె.షాహిద 490 మార్కులతో జిల్లా ఫస్ట్, ఎస్.తస్దిక్ 485 మార్కులతో టౌన్ సెకండ్, ఎస్.నఫీషాబాను 482 మార్కులతో టౌన్ థర్డ్ వచ్చింది. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన సివి రామన్ కళాశాల విద్యార్థులు







ప్రతిభ చూపిన విద్యార్థులు

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తాడిపత్రి పట్టణంలోని సివి రామన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో ఇ.నిత్యశ్రీ 466 మార్కులు, ఎం.వేణు 464 మార్కులు, వై.వరుణ్ 463 మార్కులు, ఆర్.పవిత్ర 463 మార్కులు, పి.మహాదేవి 462 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో కె.జీవన 431 మార్కులు సాధించింది. అలాగే సీనియర్ ఇంటర్ విభాగంలో పి.కుల్‌సుమ్‌భీ 988 మార్కులు, డి.అర్చన 985 మార్కులు, సి.నివిత 981, సి.వినోద్‌కుమార్ 981 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో ఏ.కీర్తి 967 మార్కులు సాధించింది. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి కళాశాల చైర్మన్ బివి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఇంటర్‌లో శ్రీమేధా జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో అనంతపురం నగరంలోని సాయినగర్ జీరో క్రాస్‌లో ఉన్న శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. జూనియర్ ఎంపిసి విభాగంలో ఆర్.సుమిత్ర 460/470, అదే విధంగా జూనియర్ ఎంపిసి విభాగంలో కె.సాయితేజ 479/500 మార్కులు సాధించి మా కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరంఎంపిసిలో ఎస్.మోతిలాల్ నాయక్ 946/1000, ఎల్.మహేష్‌నాయక్ 936/1000, ఎంఈసి విభాగంలో సి.అరవింద్‌కుమార్ 955/1000, ఎన్.మసూద్‌వలి 929/1000, ఎం.మహ్మద్ ఫరూక్ 906/1000, సిఇసి విభాగంలో ఎస్.వైష్ణవి 963/1000, వై.ఇమ్రాన్ 834/1000, ఆర్.ఉషోదయ 827/1000 మార్కులు సాధించి మా కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. మొదటి సంవత్సరం 80 శాతం, రెండవ సంవత్సరం 85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళశశాల చైర్మన్ బి.రాధిక, డైరెక్టర్లు టి.శ్రీధర్, కె.వీర విద్యార్థులను అభినందించారు. అదే విధంగా ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**అమడగూరు. ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం, ప్రథమ సంవత్సరంలో 90 శాతం ఫలితాలు సాధించారు. కళాశాల అధ్యాపకులు ప్రత్యేక తరగతులు నిర్వహించడం వల్ల ఇటువంటి ఫలితాలు సాధించామని ప్రధానారుర్యులు సి.శ్రీనివాసులు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ప్రథమ స్థానంలో వి.అమృత 949/1000 (బైపిసి), అలేఖ్య 878/1000 (సిఇసి) డి. ఉమాశంకర్ 816/1000 (ఎంపిసి), ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ప్రథమ స్థానంలో ఎం.గౌతమి 451/470(ఎంపిసి), వి.రక్షిత 381/440 (బైపిసి) ఎస్.స్పందన 383/500 (సిఇసి)లో ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.

## యల్లనూరు నుండి హిందూ ఐక్యత ర్యాలీకి బయలుదేరిన హిందూ బంధువులు

**యల్లనూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

యల్లనూరు మండల కేంద్రంలోని కోట వీధిలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం వద్ద నుండి శనివారం భారీ ఎత్తున హిందువులు తాడిపత్రిలో నిర్వహించిన హనుమాన్ విజయయాత్ర బైకు ర్యాలీకి తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవ, వరుణ్, కిరణ్, చేతు, మారుతి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా వెళుతున్న దృశ్యం

## ఇంటర్ ఫలితాలలో బ్లూమూన్ విద్యార్థుల ప్రభంజనం

- స్టేట్ ర్యాంకులు సాధించి సత్తా చాటిన విద్యార్థులు
- అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన విద్యా సంస్థల అధినేత ఏం శివశంకర్







ఆర్.మైథిలి | ఎస్.అకిల | ఎం.నికిత

**కదిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటగుళ్ల బ్లూ మూన్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. స్టేట్ ర్యాంకులు సాధించి విద్యార్థులు సత్తా చాటారు. బైపీసీ, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో తేజ వర్ధన్, పి.సభహత్ ఎం.నికితభాయి స్టేట్ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో కదిరి టౌన్ మొదటి స్థానంలో మరోసారి బ్లూ మూన్ విద్యార్థులు నిలిచారు. వారిలో ఎన్.భువనేష్, ఆర్ .మైథిలి, ఎన్.తేజస్విని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టౌన్ మొదటి స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో సభాహత్ 1000 మార్కులకు గాను 985, బుసి ఫిర్దోస్ 952, ఎస్.కె.అప్రా 931, రెడ్డి మన్విత 923, టి.నందిని 916 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఆర్.మైథిలి 1000 మార్కులకు గాను 963, ఎన్.తేజస్విని 960, ఎం.సాయి చరివిత 956, సిహబ 951, మేఘన 938, సారియా సాదిక్ 928, ఎం.సంధాని 927, ఎస్.సానియా 924, సి.ఈ.సి విభాగంలో ఎం.నికితభాయి 1000 మార్కులకుగాను 964, పిఎస్.నాజియా 947, ఎస్.శ్రీలత 939, ఎస్తాని 934, మందాకిని 924 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర బైపిసి విభాగంలో ఎస్.అఖిల 440 మార్కులకు గాను 411, అప్స మహిన్ 403, సారా సృజన్ భాయ్ 396, రియా పరహిన్ 394, ఎంపీసీ విభాగంలో భువనేష్ 470 మార్కులకు గాను 461, సాయిలహరి 452, కే.మోక్ష 449, రెడ్డి షాకీర్ 444 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను తేజ వర్ధన్ 475, అజీజ 431, నిక్షయ్ 408 మార్కులు సాధించి సత్తా చాటారు. అంతేకాకుండా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల అన్ని గ్రూపులలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్ మాట్లాడుతూ.. బైపిసి, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విభాగంలో తమ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఎంపీసీ ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో మరోసారి మా విద్యార్థులు కదిరి టౌన్ మొదటి స్థానంలో ఉండడం పట్ల అభినంద కరమైన విషయం అన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం వల్లనే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. కళాశాలలో మొదటి నుంచే ఎంసెట్, ఐఐటి, నీట్ జేఈఈ మెయిన్స్ అండ్ అడ్వాన్స్ తదితర వాటిపై పూర్తిస్థాయిలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది నుంచి రాజస్థాన్ బన్సల్ వారిచే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడ తాయన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్‌తోపాటు కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుడుకు పౌర్ణమి ప్రత్యేక పూజలు



శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి, దేవరెంటి భాస్కర్ రెడ్డి.

**నల్లచెరువు ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పౌర్ణమి సందర్భంగా స్థానిక గీతా మందిరం వెలసిన శ్రీకృష్ణుడు కు ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి దేవరెంటి భాస్కర్ రెడ్డి. ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాళ్ళ అర్చకులు సుబ్రమణ్య స్వామి సురేష్ స్వామి శ్రీకృష్ణుడికి ఉదయం నే మంగళ స్థానాలు గంధం కుంకుమ పాలాభిషేకాలు అర్చనలు ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం శ్రీకృష్ణుడు ని దర్శించుకునేందుకు మండల నుండి కాకుండా వివిధ గ్రామాల నుండి తరలివచ్చి స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అన్నదాన కార్యక్రమాలు కూడా ఆలయ కమిటీ సభ్యులు చేపట్టారు. ఈరోజు అంతా స్వామి వారి సంగీత కీర్తనలతో శ్రీకృష్ణుడి భాగవతం పలు అంశాల తో రాత్రి వరకు పవళింపు కార్యక్రమం తో ముగింపు చేశారు.

## బావిలో గుర్తుతెలియని యువకుడు శవం

**నల్లచెరువు ఏప్రిల్ 12 ప్రభాత వార్త**



బావిలో పడి మృతిచెందిన యువకుడు

మండల పరిధిలోని నడిం పల్లి గ్రామం శివరాల్లో శనివారం గుర్తు తెలియని యువకుడు 40 బావి నీటీలో బోర్ల పడి శవం లభ్యమైనట్లు స్థానికులు పోలీసులకు సమాచారం తెలిపగా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ మక్బూల్ భాష పోలీస్ సిబ్బందితో కలిసి అక్కడ చేరుకొని మృతుడుకు గల ఆచూకి కారణాలు చేపడుతున్నారు ఎవరైనా తప్పిపోయిన ఎడల నల్లచెరువు య స్ ఐ ఫోన్ నెంబర్ 9490922418, సి ఐ కదిరి రూరల్ ఫోన్ నెంబర్. 9440796853 లకు సంప్రదించగలరు. తెలిపారు.

## మాజీ సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గువ్వల మోహన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

- శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి.

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి అధినేత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దలు గ్రామానికి చెందిన గవ్వల మోహన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి డిమాండ్ చేశాడు. నిన్నటి రోజున చెన్నేకొత్తపల్లి మండలలానికి చెందిన గువ్వల మోహన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

డా.బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఈ నెల 14న జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద ఉదయం 10:00 గంటలకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులచే పూల మాలలంకరణతో కార్యక్రమం మొదలు పెట్టి, తర్వాత 10:30 గంటలకు డిపిఆర్‌సి సమావేశ మందిరం, జిల్లా పరిషత్‌లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## అమరాపురం కేజీబీవీ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణం



కేజీబీవీ విద్యార్థుల దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త

అమరాపురం కస్తూరిబా గాంధీ పాఠశాల యందు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ మరియు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ లో వందశాతంఉత్తీర్ణత సాధించినట్లు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాలు శనివారం వెలువడటంతో మొదటి సంవత్సరం నందు సిఇసి 500 మార్కులకు గాను మోనిక 476 మార్కులు, చిన్మయ 469, ఈ కావ్య 456 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. ద్వితీయ సంవత్సరమునందు1000 మార్కులకు గాను నవీనమ్మ 899 మార్కులు, ఎస్ కావ్య 838, ఆర్ ఉష 745 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయిలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తోపాటు కేజీబీవీ పాఠశాల అధ్యాపక బృందం మొదటి, ద్వితీయ సంవత్సరం నందు 100 ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థినులను అభినందించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

### జిల్లా టాపర్ గా మొదటి సంవత్సరం బైపిసి విద్యార్థిని

అమరాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఉత్తీర్ణత సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల యందు మొదటి సంవత్సరం నందు 83 మంది విద్యార్థులకు గాను 75 మంది, ద్వితీయ సంవత్సరం నందు 90 మందికి గాను 82 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. ఓబులపతి తెలిపారు. మొదటి సంవత్సరం బైపిసి యందు 440 మార్పులకు గాను 436 మార్కులు సాధించి ఎన్ గంగోత్రి అనే విద్యార్థిని జిల్లా టాపర్ గా నిలిచింది. మొదటి సంవత్సరం నందు ఎంపీసీ గ్రూప్ నందు టీ రష్మిక 442, సీఈసీ గ్రూప్ నందు రేఖ 438 మార్కులు, ఎం ఇ సి నందు బీరేంద్ర 386 మార్కులు సాధించి టాపర్ లుగా నిలిచి నట్లు ఆయన తెలిపారు. ద్వితీయ సంవత్సరం నందు బైపిసి గ్రూపులో సింధు 974 మార్కులు, ఎంపీసీ అంకిత 949, సీఈసీ మోనిక 929 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో మార్పులు సాధించినట్లు ఈ సందర్భంగాప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## సికె పల్లి కేజీబీవీ పాఠశాలలో 87.5 ఉత్తీర్ణత



ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్, 12(ప్రభాతవార్త

మండల కేంద్రమైన చెన్నై కొత్తపల్లి, కస్తూర్బా గాంధీ పాఠశాల యందు ఇంటర్మీడియట్ లో 87.5 ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూర్బా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ తెలిపారు, శనివారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే, మొదటి సంవత్సరం నందు, లీ, శి, ది, లో ఎం.తనుజ, 470, మార్కులకు గాను,420,అలాగే, కె. ప్రవళిక, 470, మార్కులకు గాను 394 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు, అలాగే ద్వితీయ సంవత్సరంలో, సి,పూజిత ,1000, మార్కులకు గాను, 902,అలాగే ఏ. గణిత, 1000 మార్కులకు గాను,876 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు ఈ సందర్భంగా పేరునత సాధించిన విద్యార్థినిలకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు

## కేబుల్ వైరు చోరీ లబోదిబో మంటున్న రైతులు

బత్తలపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



కేబుల్ వైరును కత్తిరించుకుని పోవడంతో ఖాళీగా ఉన్న బోరు బావి

వ్యవసాయ బావుల వద్ద మోటారుకు విద్యుత్ సరఫరా అయ్యే కేబుల్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు అప్పహరించుకు పోయినట్లు పలువురు రైతులు వాపోయారు. బాధిత రైతులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని నల్లబోయనపల్లి గ్రామానికి చెందిన మల్లిఖార్జునరెడ్డి, దామోదర్రెడ్డి, బానం చంద్రశేఖర్రెడ్డి, కులశేఖర్రెడ్డి, పృథ్వీనిరంజన్రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకరరెడ్డి. నరసింహారెడ్డి, భరత్కుమార్రెడ్డిలతో పాటు మరికొందరు రైతులు తమకున్న పొలంలో చీనీ పంటను సాగు చేసుకుంటున్నారు. వీరు తమ బావుల వద్ద మోటార్లు ఏర్పాటు చేసుకుని పొలంకు నీరు పెట్టుకుంటున్నారు. అయితే శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మోటారుకున్న కేబుల్ వైరును కత్తిరించుకుని వెళ్లిపోయారు. శనివారం బావుల వద్దకు వెళ్లిన రైతులు కేబుల్ వైరును కత్తిరించినట్లు గుర్తించారు. ఒకరికొకరు రైతులు ఫోన్లు చేసుకుని తమ బావి వద్ద కేబుల్ కత్తిరించుకు వెళ్లారంటూ సమాచారం అందించారు. ఇలా మిగిలిన రైతులు తమ బావుల వద్దకు వెళ్లి కేబుల్ కత్తిరించుకుని వెళ్లినట్లు గుర్తించి బావురుమన్నారు. కేబుల్ వైరు మీటరు ధర రూ.150లు ఉందన్నారు. ఇలా ప్రతి రైతు బావి వద్ద దాదాపు 10 నుంచి 15 మీటర్లు వరకు కేబుల్ వైరును కత్తిరించుకున్నట్లు సమాచారం. కేబుల్ను కరిగించి అమ్ముకుంటే అధిక ధర వస్తుందని దొంగలు ఇలా చేస్తున్నారని రైతులు తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నారు.

## రామగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 86 శాతం ఉత్తీర్ణత

రామగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో 86.25 ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సత్యనారాయణయాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం 45 మంది పరీక్షలు రాయగా 35 మంది ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా రెండవ సంవత్సరంలో 35 మంది పరీక్షలు రాయగా 34 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అదే విధంగా మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరం 74 మందికిగాను 56 మంది ఉత్తీర్ణత సాధించగా రెండవ సంవత్సరంలో 39 మందికిగాను 32 మంది ఉత్తీర్ణత సాధించగా ఒకరు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ సర్వేశ్వరి తెలిపారు. అదే విధంగా కెజిబివిలో మొదటి సంవత్సరం 38 మందికిగాను, 26 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరంలో 16 మందిగాను 16 మంది పాసయ్యారని కెజిబివి ప్రిన్సిపాల్ సౌమ్యలత పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా చెన్నకేశవ స్వామి రథోత్సవ వేడుకలు,

### - భక్తులను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు,

### - ముఖ్య అతిథిగా హాజరైన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి





రాతి దూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ,స్వామివారి మడుగు తేరును లాగుతున్న ఆర్యవైశ్యులు కూటమి నాయకులు

తాడిమర్రి ఏప్రిల్ 12 (ప్రభాతవార్త)



భక్తులకు కనువిందు చేస్తున్న చెక్కభజన కళాకారులు

మండల కేంద్రంలో శనివారం శ్రీ లక్ష్మీ తారమ చెన్నకేశవ స్వామి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు తెల్లవారు జాము నుండే స్వామివారి కి ప్రధాన అర్చకులు జయరామయ్య, సంతోష్ శర్మ లు ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలు నిర్వహించారు. వే ద పండితుల మంత్రోచ్చారణల నడుమస్వామి వారు అందంగా అలంకరించిన రథంపై ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆర్యవైశ్య లు కూటమి నాయకులు మడుగుతేరును లాగారు. రథోత్సవ వేడుకలకు జిల్లా నలుమూల ల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరై స్వామి వారి సన్నిధిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనం తరం డిసిఎంఎస్ మాజీచైర్మన్ తాడిమర్రి చంద్రశే ఖర్రెడ్డిఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సంబరా లలో పాల్గొని రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభించారు. రైతు సంబరాలలో ప్రథమ స్థానంలో నిలిచిన కోడె గిత్తలకు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి కుమారు లు మనోజ్ కుమార్ రెడ్డి, చెన్నారెడ్డిల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. రథోత్సవం సందర్భంగా చెక్కభజన, గురవయ్యల విన్యాసాలు, రాతి దూలం లాగుడు పోటీలు భక్తులకు కనువిందు చేశాయి. రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేసి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి.

డి.హీరేహాళ్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



చికిత్స పొందుతూ మృతిచెందిన శ్రీరామ హరికృష్ణ(28)

బళ్లారి టౌన్లో నివాసం ఉండే శ్రీరామ్ హరికృష్ణ(28) రోడ్డు ప్రమాధానికి గురై బళ్ళారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్రెడ్డి అందించి న వివరాలమేరకు మృతుడుజిందాల్ ఫ్యాక్టరీ లో ప్లాంట్ నందు షిఫ్ట్ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తుండే వారని ఆయన చెప్పారు. శుక్రవారం తన మిత్రుడు సహచర ఉద్యోగి నరేంద్రరెడ్డితో కలిసి మోటార్ సైకిల్ పై డి.హీరేహాళ్ మండల పరిధిలోని గవిసిద్దేశ్వర స్వామి దర్శనం వెళ్తుండగా మండల పరిధిలోని ఓబులాపురం సమీపంలో 150ఏ జాతీయ రహదారి ప్లై ఓవర్ పై అస్మాత్తుగా కుక్క అడ్డం రావడంతో మోటార్ సైకిల్ అదుపుతప్పి సమీపంలోని విద్యుత్తు స్తంభంకు ఢీ కొట్టడం జరిగిందని ఎస్సై తెలిపారు. ప్రమాదానికి గురైన యువకుడిని హుటాహుటిన చికిత్స కోసం బళ్లారి విమ్స్కు తరలించడం జరిగిందని, చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడని ఎస్సై వివరించారు. మృతుడికి భార్య శ్రావణి, ఒక కుమారుడు కార్తీక్ సంతానమని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

రామగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు గ్రామంలో ఈ నెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని దండోరా నాయకులు శ్రీరాములు, వెల్డింగ్ గంగన్న, మాజీ సర్పంచ్ గంగాధర, జెసిపి పెద్దన్న, బేల్దారి పెద్దన్నలు శనివారం ఒక ప్రకటనలో కోరారు. సోమవారం ఉదయం అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి కేక్కట్ చేసి పెద్ద ఎత్తున వేడుకలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం సభ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మండలంలోని దళితులతోపాటు అన్ని కుల సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. అదే విధంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీ కొని వృద్దురాలికి కాలు విరిగింది, బాలుడికి తీవ్రగాయాలు

అగళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని జంగమరపల్లి క్రాస్లో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాపక్క(60) వృద్దురాలికి అక్కడికక్కడే కాలు విరిగింది.మరో బాలుడికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కసాపురం నుంచి రత్నగిరి రోడ్డులో వెళ్తుండగా రత్నగిరి రోడ్డు నుంచి అగళివైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఈ ద్విచక్ర వాహానికి బలంగా గుద్దడంతో వృద్దురాలికి కాలువిరిగి, బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి, నిన్న రాతి కసాపురంలో జరిగిన రామాయణం నాటకం చూడటానికి వచ్చిన పాపక్క ద్విచక్ర వాహనంలో తిరుగు ప్రయాణం చేస్తుండగా, అటు నుంచి ద్విచక్ర వాహనంలో వచ్చిన వ్యక్తి బలంగా కొట్టడంతో ప్రమాదం జరిగిందని ఏఎస్ఐ శ్రీరాములు తెపారు. సంఘటనస్థలానికి ఏఎస్ఐ శ్రీరాములు చేరుకుని, ప్రమాదం చేసిన బండిన స్వాధీనం చేసుకోవడంతోపాటు అతని కోసం గాలిస్తున్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణత

గుత్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ప్రతిభ కనబరిచిన విద్యార్థిని లిఖిత

పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 73 ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మీనాక్షి తెలిపారు. అదేవిధంగా వార్షిక ఫలితాలలో 43 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మోడల్ స్కూల్లో ద్వితీయ సంవత్సరంలో 73 శాతం ఉత్తీర్ణత, అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో 50 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఉష తెలిపారు. అదేవిధంగా గుత్తికి చెందిన ఉపాధ్యాయుడైన ప్రసాద్, భారతి కుమార్తె లిఖిత ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 986/1000 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో ఆ విద్యార్థిని తాడిపత్రి రిటైర్డ్ ఏఎస్డబ్ల్యుఒ శామ్యూల్తో పాటు పలువురు అభినందించారు.

## నేటి నుండి మూడు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గుత్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పద్మనాభపిళ్లై

గుత్తి పట్టణంలోని 220 కెవి లైన్లో మరమత్తులు కారణంగా మండలంలోని మూడు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందని ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభపిళ్లై తెలిపారు. లెవెన్ కె.వి లైన్ ఆఫ్ చేయడం వల్ల గుత్తి మండలంలోని అబ్బేదొడ్డి, అనగానదొడ్డి, పెద్దొడ్డి గ్రామాలకు ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందన్నారు. అయితే ఆయా గ్రామాలకు త్రీఫేస్ సప్లై వుంటుందని ఆయన తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో మండల విద్యార్థుల ప్రతిభ

తాడిమర్రి ఏప్రిల్ 12 (ప్రభాతవార్త)

గత మార్చి నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో మండలానికి చెందిన విద్యార్థినీ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం పరీక్షల ఫలితాలలో 26 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా వారిలో 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారనిప్రథమ సంవత్సరం ఫలితాలలో 57 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా వారిలో 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో జి. సబిహ(లీ.శి.ది) లో 900, మార్కులు ఎస్. శిరీం తాజ్(త్రీఫ్ల) లో 789 మార్కులు సాధించారని అన్నారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎస్ దీపిక (లీ.శి.ది) లో 389 మార్కులు అలాగే బి.యమున(లీ.శి.ది) లో 380 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే దినేష్ రెడ్డి (లీ.శి.ది) లో 377 మార్కులు, ఎస్. ఆఫ్రిన్ 376 మార్కులు టి బాలరాజు(లీ.శి.ది) లో 342 మార్కులుసాధించారని అన్నారు. ఉన్నతమైన బోధన ప్రమాణాలు అధ్యాపకుల కృషి మరియు విద్యార్థుల పట్టుదలతో ఈ ఫలితాలను సాధించాలని అన్నారు. అలాగే తాడిమరి గ్రామానికి చెందిన ఆర్వేటి ఈశ్వరయ్య కుమార్తె భావన 1000కి 981 మార్కులు ఆంధ్రప్రభ విలేకరి మసుగు ఆదినారాయణ కుమార్తె మసుగు సాయి దుర్గ 1000కి 950 మార్కులు సాధించారు. వీరిద్దరూ అనంతపురం జిల్లా వివేకానంద కాలేజీలో చదివి ఈ ఘనత సాధించారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉరవకొండ కేజీబీవీలో ద్వితీయ సంవత్సరంలో 97.2శాతం ఉత్తీర్ణత

### -942 మార్కులతో ద్వితీయ సంవత్సరంలో టాపర్గా ఆర్.భార్గవి

### -481 మార్కులతో మోదటి సంవత్సరంలో టాపర్గా ఆర్.దీపిక



ఆర్.భార్గవి 942 , జి.శిరీష 937 ,ఆర్.దీపిక 481 , ఎం.వర్షిత 475

ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపీహెచ్డబ్ల్యూ (ఎఫ్)) కోర్సు ద్వితీయ సంవత్సరం లో 36 మంది విద్యార్థినులు పరీక్షలు రాగా 35 మంది ఉత్తీర్ణులు కాగా 97.2 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా మోదటి సంవత్సరంలో 36 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 29 మంది ఉత్తీర్ణులుకాగా 80.5శాతం ఉత్తీర్ణత నమోదైందని ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి శనివారం తెలిపారు ద్వితీయ సంవత్సరంలో ఆర్.భార్గవి 942/1000 మార్కులతో విద్యాలయం టాపర్గా నిలువగా, జి.శిరీష 937 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. మోదటి సంవత్సరంలో ఆర్.దీపిక 481 మార్కులతో మోదటి స్థానంలో నిలువగా, ఎం.వర్షిత 475 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. విద్యార్థినులను ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి అభినందించారు.

## ఘనంగా శ్రీ అజ్జయ్య స్వామి జాతర మహోత్సవం

మడకశిర ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



శ్రీ అజ్జయ్య స్వామి ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

పట్టణ పరిధిలోని బేగార్లపల్లి క్రాస్ లో వేలసి నశ్రీ అజ్జయ్య స్వామి జాతర మహోత్సవాన్ని భక్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శ్రీఅజ్జయ్యస్వామి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేకపూజలను జరిపించి స్వామివారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమం లో మండలకన్వీనర్ లక్ష్మీనారాయణ, జడ్పిటిసిఉమేష్, మీడియా కోఆర్డినే టర్ బేగార్లపల్లి రవి, అక్కంపల్లి బాబు, మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

కంబదూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఇంటర్ బోర్డు వెల్లడించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీవల్లి శనివారం వెల్లడించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శైలజ 885, సీఈసీలో ప్రతిమ 864, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఈ .విష్ణు 405, బి మనోహర్ 402 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు ఆమె తెలియజేశారు. ఉత్తమ మార్కులు వచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది అభినందించారు.

## రాకెట్ల గ్రామంలో నేత్రపర్వంగా సుంకలమ్మ రథోత్సవం

### -ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాల నిర్వహణ

### -రథోత్సవ కార్యక్రమంలో వేలసంఖ్యలో పాల్గొన్న భక్తజనం

ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ప్రత్యేకాలంకరణలో శ్రీ సుంకలమ్మ అమ్మవారు



సుంకలమ్మ రథోత్సవం కొనసాగుతున్న దృశ్యం

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో వెలసిన సుంకలమ్మ అమ్మవారి రథోత్సవం విశ్వావసు నామ సంవత్సరం ఛైత్రశుద్ధ పౌర్ణమి శనివారం సాయంత్రం నేత్రపర్వంగా జరిగింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని మేళతాళాల నడుమ ఊరేగించి ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బ్రహ్మరథంలో కొలువు దీర్చారు. రథం ముందు బలిహరణ ఇతరత్రా పూజా కార్యక్రమాలు కొనసాగగా రథం ముందు గుమ్మడికాయ పగులగొట్టి పూజలు నిర్వహించిన అనంతరం సుంకలమ్మ తల్లీ చల్లంగా దీవించమ్మా అంటూ భక్తులు రథాన్ని ముందుకులాగి ఆలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి కూడా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి రథోత్సవాన్ని తిలకించి మంత్రముగ్దులయ్యారు. రథోత్సవంలో చెక్కభజనలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలువగా చుట్టుప్రక్కల గ్రామాల నుండి కూడా వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువనేత వై.నిఖిల్రెడ్డి కుటుంబం, గ్రామ సర్పంచ్ డి.శివమ్మ, మాజీ సర్పంచ్ ఎం.అశోక్కుమార్ పాల్గొన్నారు.

## రేపటి పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు

### - జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఈ నెల 14 న దివంగత డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి.రత్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీస్ కార్యాలయానికి ఫిర్యాదులు అందజేసేందుకు ఎవరు రావొద్దని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మండల టాపర్గా కావ్య

అగళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను మంత్రి నారా లోకేష్ నేడు విడుదల చేశారు. సదరు ఫలితాల్లో కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న ఎం.కావ్య మండల్ ప్రథమ స్థానంలో నిలిచింది. 1000 మార్కులకు గాను 925 మార్కులను సాధించి మండల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో సి.వర్షా 909/1000 మార్కులు సాధించి ద్వితీయ స్థానం నిలబడింది. రోజా 805 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా 500 మార్కులకు ఇ.శిల్ప 475 సాధించి ప్రథమ శ్రేణి, కల్పన 469 మార్కులతో ద్వితీయ శ్రేణి, కవిత 450 మాటలతో తృతీయ శ్రేణి సాధించినట్లు కేజీబీవీ ఎస్ఓ నాగరత్న తెలిపారు. మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయి అధికారులు ఎంఇఓ చంద్రశేఖర్ నాయుడు అభినందించారు.

## నూతన ఆలయ నిర్మాణానికి త్వరలోనే ప్లాన్ తయారీ

### -జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయ సందర్శనలో దేవాదాలయశాఖ స్తపతులు, అధికారులు

ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఆలయాన్ని సందర్శించిన అధికారులతో ఆలయ కార్యనిర్వహణ అధికారి, దాతలు, గ్రామ ప్రజలు

వాస్తు, వివిధ అంశాలనం వరిగణిలోకి తీసుకొని త్వర లోనే నూతన ఆలయ నిర్మాణానికి ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని విజయవాడ లోని దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రధాన కార్యాలయం (కమీషనర్ ఆఫీస్) స్తపతి పి.పరమేశ్వరప్ప, కర్నూలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీనివాస్ ప్రసాద్, అసిస్టెంట్ స్తపతి జి.సుబ్రమణ్యం తెలిపారు. వజ్రకరూరు మండలంలోని దక్షిణ కాశీగా పిలువబడే జరుట్ల రాంపురం గ్రామంలోని జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య, అర్చకులు రాజేంద్రస్వామి, దాతలు, గ్రామస్థులు ఆలయ విశిష్టతను, క్షేత్ర ప్రాశస్త్యాన్ని వివరించారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా నూతన ఆలయాన్ని నిర్మించడానికి ప్లాన్ సిద్ధం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి ముఖ్య కార్యనిర్వాహకులు సాగర్ ఎంటర్ ప్రైజస్ అధినేత నరిశేటి రామకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్లో వికసించిన విద్యా కుసుమం వడ్డెర సాయివీణ

గోరంట్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఇంటర్లో సత్తా చాటిన సాయివీణ

గోరంట్ల మండలం శీనప్పల్లి గ్రామానికి చెందిన వడ్డే రవిమోహన్ కుమార్తె వడ్డెర ఆణిముత్యం సాయివీణ శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 462/470 మార్కులతో సత్తా చాటింది. విజయవాడలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చదువుతున్న ఈ చదువుల తల్లి క్యాంపస్లోనే మొదటి స్థానంలో నిలిచినట్లు తల్లిదండ్రులు తెలియచేశారు, తమ కుమార్తె ప్రతిభకు ఇది ఒక నిదర్శనమని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా సాయివీణను ప్రశంసిస్తున్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన బంగారు తల్లి సాయివీణను తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్రలు అభినందించారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి జన్మదిన వేడుకలు

అగళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి నరసింహస్వామి ఆలయంలో ఆంజనేయస్వామి జయంతితోపాటు శ్రీరామనవమి వేడుకలను జరుపుకున్నారు. ఆ ంజనేయస్వామి సీతారామ చిత్రపటాన్ని వివిధ రకాల పూలతో వివిధ రకాల పూలతో అలంకరించారు. వీధికి చెందిన వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు పానకం, పెసరబ్యాళ్లు భక్తులకు పంపిణీ చేశారు.

09ATP27_09ATP27.qxd 12-04-2025 PM 11:46 Page 1



## జూనియర్ కళాశాల, గురుకుల బాలికల పాఠశాలలో ఉత్తీర్ణత శాతం ఇదే

**అమరాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



జూనియర్ కళాశాల విద్యార్థులు దృశ్యం

అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో70 మందికి గాను 63 మంది విద్యార్థులు, ప్రథమ సంవత్సరమునందు 104 మంది విద్యార్థులకు గాను 78 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ నాయక్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ సంగీత 966 మార్కులు, బైపిసి అక్షయ 966, సీఈసీ మానస 927, హెచ్ ఈసి నాగమణి799 మార్కులు, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ కీర్తన456, బైపిసి సంధ్య421, సీఈసీ సాయి నిఖిల్466, హెచ్ ఈసి ప్రత్యుష్ 372 మార్పులు సాధించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల యందు మొదటి సంవత్సరం నందు 78 మందికి గాను 73, ద్వితీయ సంవత్సరం నందు 62 మందికి గాని 61 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ద్వితీయ సంవత్సరం నందు ఎంపీసీ గ్రూప్ సుప్రియ 971, జయశ్రీ 961, బైపిసికి చెందిన జస్మిత 950 మార్కులతో మొదటి సంవత్సరం నందు బైపీసీలో బిందు, జోత్స్న పూజిత రూపశ్రీ నలుగురు 414వంతున, ఎంపీసీ లో నవ్య,అర్చన ఇద్దరు460వంతున మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారు.

## గ్రామ సిరి సొసైటీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

**చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్, 12(ప్రభాతవార్త**



నూతన భవనంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్ర మైన చెన్నె కొత్త పల్లిలోని టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో చింతవనం ప్రాంగ ణం నందు శనివా రం గ్రామ సొసైటీ నూతన కార్యాలయాన్ని ప్రారంభిం చారు, ఈ కార్యాలయాన్ని టింబట్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు మేరీ వట్టం, గంగోలి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామసరి సొసైటీ 2010వ సంవత్సరంలో నిరుపేద కూలీల కోసం ఏర్పాటు చేయబ డిందని, ఈ సొసైటీ ప్రస్తుతం 64 గ్రామాల్లో 99 సంఘాలు, 1511 మంది సభ్యులు ఉన్నారన్నారు, ఈ సభ్యుల ద్వారా, రెండు కోట్ల 82 లక్షల రూపా యలతో, నిర్వహించబడుతుందన్నారు, గ్రామ సిరి సొసైటీ కొత్త గ్రామాలకు కూడా పనిచేయాలని మారిన అభివృద్ధి చెందాలని, సూచించారు, ఈ సందర్భంగా, సొసైటీ పాలకవర్గమునకు అలాగే సిబ్బందికి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, రమేష్, జయశ్రీ, విభ, అలాగే, ఈడి సుకన్య, సభ్యులు హాజరయ్యారు.

## మండలంలో వైభవంగా హనుమాన్ జయంతి

**బత్తలపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



అంజనీ పుత్రుడుగా భక్తులతో స్తుతించబడే ఆంజనేయస్వామి జయంతి ని శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామిని కొలిచే వారికి శనివారం ఆంజనేయస్వామి జయంతి రావడంతో భక్తులు పారవశ్యంలో మునిగిపోయారు. పోట్లమర్రి, వేల్పుమడుగు, గుమ్మల్లకుంట, విశ్వనాదపురం, మాల్యవంతం, సంజీవపురం, ఎం.చెర్లోపల్లి, ముపూరు, సంగాల తదితర గ్రామాల్లోని ఆలయాలలో హనుమంతుడి నామం వాడవాడలా మార్మోగింది. వైశాఖాన్ని పురస్కరించుకొని హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామా ల్లోని ఆలయాల్లో గణపతి పూజ, క్షీరాభిషేకం, సహస్ర నాగవల్లి పూజ. శ్రీహరి వాయుస్తుతితో తేనేభిషేకం, ఆకుపూజ, వడమాల, అంజనేయస్వామి మహత్యం, ప్రవచనం కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ఆనంత రం ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారుల చెక్కభజన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.సంగాలలోసర్పంచు రాజశేఖరెడ్డిఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

## రామాపురం పాఠశాల పూర్వ విద్యార్థిని ఇంటర్మీడియట్ ఫలితలలో ఉత్తమ ప్రతిభ

**బత్తలపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

రామాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ, అరుణమ్మ ల కుమార్తె మోనిక శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్లో 470 మార్కులు గాను 465 మార్కులు సాదించ్చినట్లు పీఈటి లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోనిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం లో పదవ తరగతి వరకు చదివిం ధన్నారు. పదవ తరగతి లో 578 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది నీరుపేద విద్యార్థుల కు ఉన్నత విద్య చదివే అవకాశం కల్పిస్తున్న ఆర్ డి టి సంస్థ సహకారం తో ఆర్డిటి సెట్లో సెలెక్ట్ అయ్యి ఇంటర్ చదువుతోందన్నారు. పాఠశాల స్థాయి లో జాతీయ జూనియర్ బాల్ బాడ్మింటన్ గేమ్స్ లో సైతం పాఠశాల కు వన్నెతేచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్డిటి సహకారం తో విజయవాడ చైతన్య కాలేజీ లో ఈ ప్రతిభ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయులు మోనికను అభినందించారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత

**బ్రహ్మసముద్రం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



విద్యార్థిని హేమావతి ,విద్యార్థిని చందన

మండల కేంద్రం నందు ఆబెద్కర్ గురుకుల పాఠశాల యందు 2024.2025. సంవత్సరమునకు 35 మంది విద్యార్థులు హాజరు కాగా 100 అందరూ ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ సౌభాగ్య లక్ష్మి తెలియజేశారు. ద్వితీయ సంవత్సరంలోయం. చందన సీఈసీ నందు వెయ్యి మార్కులకు గాను 87 7.మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా వై హేమావతి వెయ్యి1000. మార్కులకు గాను ఎనిమిది వందల అరవై ఎనిమిది మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు సదరు విద్యార్థులు స్కూల్ నందు మంచి మార్కులతో పాసైనందుకు. కళాశాల ప్రిన్సిపల్స్ సౌభాగ్య లక్ష్మి .మరియు పాఠ శాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియ చేశారు.

## పేదల హృదయాలలో చిరస్మరణీయుడు ఫాదర్ ఫెర్రర్

**బత్తలపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న విశాలా ఫెర్రర్

జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో పేదలకు అండగా నిలిచి వారి హృదయాలలో చిరస్మరణీయుడుగా దివంగత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నిలిచారని ఆర్డిటి మహిళా విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మాల్యావంతం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసుకొన్న దివంగత విన్సెంట్ ఫెర్రర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆర్డిటి మహిళా విభాగం డైరెక్టర్ విశాలా ఫెర్రర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎంతో కృషి చేశారన్నారు. ఫాదర్ చూపిన బాటలో ఆర్ డి టి సంస్థ జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక సేవా కార్యక్రమాలు, మహిళలకు ఆర్థిక స్వావలంభన, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడం జరుగుతోందన్నారు. ఆయన చేసిన సహాయాన్ని గుర్తుపెట్టుకుని మరింత మందికి సహాయం అందించినప్పుడే ఆయన ఆశయం నెరవేరుతుందన్నారు. అంతకుముందు ఆమె చేతుల మీదుగా ఫాదర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశాల ఫెర్రర్ ను సంఘ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో రీజినల్ డైరెక్టర్ ప్రమీల, ఏటీఎల్ క్రిష్ణ, ఎస్టిఎల్ లు వెంకటేష్, కావేరి, మధు, సి ఓ నాగరాజు, సీబీటీ వీరనారప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఫెర్రర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విశాలా ఫెర్రర్

## మహిళా చట్టాలపై ఉచిత న్యాయ సేవా సదస్సు

**చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్, 12,(ప్రభాతవార్త**



మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆర్థిక సహకారంతో, మహాశక్తి సమాఖ్య, ఆదిశక్తి సొసైటీ, ఆధ్వర్యంలో, శనివారం, చెన్నె కొత్తపల్లి మండల పరిధిలోని, బసంపల్లి, గ్రామంలో ఉచిత న్యాయ సేవా సదస్సు నిర్వహించారు, ఈ న్యాయ సేవా సదస్సు, ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలు, ఈ, అశ్వత్తమ్మ, ప్రధాన కార్యనిర్వాహణాధికారి ఈ. కవిత, ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా, తాగుడు, గ్రహహింస, మహిళలపై అత్యాచారం, మహిళలు హింసకు గురి అవుతున్నారని, ఆదిశక్తి సొసైటీ సిబ్బంది గ్రామాలలో మహిళలకు ఒక నాటక రూపంలో ప్రదర్శించి, వీటిపై, అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి వాటి వల్ల మహిళలు, ఎలాంటి సమస్యలకు గురవుతున్నారని అక్కడికి వచ్చిన మహిళలకు వివరించారు, అలాగే హింసకు గురవుతున్న మహిళలు మహిళా చట్టం ద్వారా ఏ విధంగా హింసను తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు, సమావేశానికి వచ్చిన మహిళలు కూడా వారి మనోభావాలను సభ ముందు వ్యక్తపరిచారు,ఈ కార్యక్రమంలో, టింబక్టు కలెక్టివ్, సంస్థ నుండి పావని, గౌరి, పాలక మండలి సభ్యులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



ర్యాంకు సంపా దించిన విద్యార్థులు.

డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలు శనివారం వెలువడినట్లు జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు ఎం.రాజుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ద్వితీయ సంవత్సరం 73శాతం, మొదటి సంవత్సరం 78శాతం సాధించాయన్నారు. కళాశాలలో మొదటి ర్యాంకు ఎస్.వెన్నెల 852, రెండవ ర్యాంకు వి.అనిత 761, మూడవ ర్యాంకు 756 ఉత్తీర్ణత వచ్చాయన్నారు. అలాగే మొదటి సంవత్సరం మొదటి ర్యాంకు 466 చిట్టెమ్మ, రెండవ ర్యాంకు వైమాల 422, మూడవ ర్యాంకు 417, ఎన్. మొవినాభి కళాశాల యందు ఫలితాలు వచ్చాయని ఆయన తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో జిల్లా స్థాయిలో సత్తా చాటిన అయేషా

**గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్లు శ్రమ అంటున్న విద్యార్థులు**

**జిల్లా మొదటి స్థానంలో చూడాలని ఉంది.. ప్రిన్సిపాల్ ఆంజినేయులు**

**కణేకల్లు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



అయేషాను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఆంజినేయులు.

శనివారం వచ్చిన ఇంటర్ ఫలితాలలో రాయదుర్గం నియోజకవర్గంలోని మొదటి స్థానంలో వేయి మార్కులకు గాను 976మార్కులు సాధించి బిస్కెట్ల అయేషా ఫలితాలు సాధించింది. కణేకల్లుకు చెందిన వార్త విలేఖరి అబ్దుల్‌రౌఫ్ కుమార్తె బిస్కెట్ల అయేషా జిల్లా వ్యాప్తంగా రెండవ స్థానంలోనూ నియోజకవర్గంలో మొదటి స్థానంలోనూ ఫలితాలు సాధించి కార్పొరేట్ కాలేజీలకు దీటుగా గవర్నమెంట్ కాలేజీలు కూడా ఉన్నాయని నిరూపించింది. అలాగే పెద్ద దేవర అమీనా ఫిజా వేయి మార్కులకు 970మార్కులు సాధించాడు. అలాగే కే.శిక్షావలి 1000మార్కులకు గాను 967మార్కులు సాధించాడు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో ఆదినారాయణ కుమార్తె పూజారి అర్చన 470మార్కులు గాను 459మార్కులు సాధించి కాలేజీ ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే ఇల్లూరు గోపీచంద్ 470గాను 451మార్కులు సాధించారు. అలాగే పిఎండి యూసబ్ 470మార్కులు గాను 448మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా శనివారం ప్రిన్సిపాల్ ఆంజినేయులు కాలేజీ సిబ్బందితో కలిసి విద్యార్థులు వారి వారి పేరెంట్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్ సెకండియర్‌లో రాయదుర్గం నియోకవర్గం మొదటి థ్థనంలో వచ్చిన అయేషా మరియు ఇంటర్ మొదటి సంవత్సరంలో కాలేజ్ ప్రథమ స్థానంలో వచ్చిన అర్చన వారి పేరెంట్స్ బిస్కెట్లు వార్త విలేఖరి అబ్దుల్ రౌఫ్, ఆదినారాయణ మాట్లాడుతూ గవర్నమెంట్ కాలేజీలో వద్దని ప్రైవేట్ కాలేజీలో చేర్పించాలని తన స్నేహితులు చెప్పినా వినకుండా గవర్నమెంట్ కాలేజీలో చేర్పించామన్నారు. కణేకల్లు గవర్నమెంట్ కాలేజీలో ప్రిన్సిపాల్ ఆంజినేయులు మరియు లెక్చలర్ల మీద నమ్మకంతోనే విద్యార్థుల కష్టపడి జిల్లా స్థాయి ఫలితాలు సాధించారన్నారు. మా పిల్లలు ఈ ఫలితాలు సాధించడానికి కారణమైన ప్రిన్సిపాల్ ఆంజినేయులుకి లెక్చరర్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెక్చలర్లు రామాంజినేయులు, వెంకటేశులు, రమేష్, ధనుంజయ, అన్వర్ బాష, వీరేష్, నాగ ప్రసాద్, జైకృష్ణ, శైలజ, లక్ష్మి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి సొసైటీ ఉప అధ్యక్షురాలు బి.కాంతమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవ సదస్సు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**రామగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై చట్టపరిధిలో మహిళల హక్కుల గురించి అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసిన మహిళ శక్తి సమైక్య, ఉప అధ్యక్షురాలు కాంతమ్మ, ప్రధాన కార్యనిర్వహణ అధికారి బి.కాంచన ఆధ్వర్యంలో రామగిరి మండలం ఎం.సి.పల్లి గ్రామం శనివారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. త్రాగుడు, గృహహింస, మహిళల అనారోగ్యాల పట్ల అవగాహన కల్పించారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం మహాశక్తి సొసైటిని సంప్రదించి పరిష్కార మార్గం వైపు ముందుకు వెళ్లాలని టింబక్ ప్రోగ్రాం అసోసియేట్ రవళి, సిబ్బంది పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన కల్పిస్తూ, హింసకు గురవుతున్న ప్రతి మహిళ చట్టం ద్వారా ఎలా రక్షణ పొందవచ్చునని కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తెలియజేశారు. ఉచిత న్యాయ సేవా సదస్సులో పాల్గొన్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కార్యక్రమానికి టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ, హాజరు కాగా, పాలకవర్గ కమిటీ సభ్యులు అలాగే సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**అగళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు జగన్నాథ, శషికల, నందిని



ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఉష, సునీత, బిందుశ్రీ

ప్రభుత్వం ఇంటర్ ఫలితాలను విడుదల చేసింది ఈ ఫలితాల్లో అగళి, కెజివి గుప్తా కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబర్చారు. ఇంటర్మిడియెట్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో కెజివి గుప్తా కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 52 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం ఇంటర్మిడియెట్ ఫలితాల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘురామ్ తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఉష 427/500 సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచింది. 400/500 ద్వితీయ స్థానంలో సునిత నిలిచింది, బిందు శ్రీ 349/500 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. ఇంటర్మిడియెట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జగన్నాథ్ 827/1000మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానం, మండల స్థానంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. శిరీష 811/1000 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించింది. నందిని 734/1000 మార్కులు సాధించి కళాశాలలో తృతీయ స్థానంలో నిలిచింది. విద్యార్థులు ఈ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చారని కళాశాల యాజమాన్యం అధ్యక్షులు గోవిందప్ప, కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వెంకటేష్‌కుమార్, కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, కోఆర్డినేటర్ శివప్ప, ఉపాధ్యక్షులు దేవరాజు, కృష్ణప్ప, కల్లప్ప, రవికుమార్‌లు విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ఫలితాల్లో కెజివి గుప్తా కళాశాల విద్యార్థులు అందులోనూ విద్యార్థినీలు ప్రతిభ కనబర్చడం చాలా సంతోషంగా ఉందని కళాశాల యాజమాన్యంతోపాటు అధ్యాపకులు అన్నారు.

## శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూషకు అంబేద్కర్ జాతీయ అవార్డు ప్రధానోత్సవం.

**రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



అవార్డు అందుకుంటున్న శ్రీరామ్‌ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూష

నియోజకవర్గంలో అత్యుత్తమ్మ సేవలు అందిస్తున్న శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూషకు చిత్తూరు నగరంలోని విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇంపాక్ట్ నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ అధనక్షురాలు పి.అనూషకు అంబేదనకర్ జాతీయ అవార్డును ప్రధానోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ నాటి మహనీయులు చేసిన పోరాట ఫలితమమే నేటి పౌరులకు విద్య, ఉద్యోగ, ఉపాధి, మహిళలకు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి పునాధులు వేసిన నేటి యువతకు చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు జాతీయ స్థాయిలో ఆయా రంగాలలో సేవలందిస్తున్న సామాజిక కార్యకర్తలకు అవార్డు ప్రధాన స్థానం చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా శ్రీరామ్ ఫౌండేషన్ అనూషకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అవార్డు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాను చేస్తున్నటువంటి సేవలు ఆదర్శనీయమని, అభినందనలు తెలియజేస్తూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ గౌరవ అధ్యక్షులు అవార్డు అందించారు.

## ఘనంగా శ్రీ జంబుకేశ్వరస్వామి రథోత్సవం....

**రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



స్వామివారి రథోత్సవాన్ని లాగుతున్న భక్తులు.

పట్టణంలోని ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన శ్రీ జంబుకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారి వెండి తేరును పుష్పాలతో సర్వసుందరంగా అలంకరించి రథోత్సవం ముందు అర్చకులు హోమాలు నిర్వహించారు. అనంతరం తేరుబజార్ నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథోత్సవం పై ఉంచి తేరుబజార్ నుండి వినాయకసర్కిల్ వరకు లాగారు. వినాయక సర్కిల్‌లో భక్తులు స్వామివారికి టెంకాయలు, పూలు, అందించి వారిమొక్కులు తీర్చుకున్నారు.

## రేణుమాకులపల్లిలో వైభవంగా సుంకలమ్మ రథోత్సవం

**-పెద్దఎత్తున పాల్గొన్న భక్తజనం**

**ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



సుంకలమ్మ రథోత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధి లోని రేణిమాకులపల్లి గ్రామంలో వెలసిన సుంకలమ్మ అమ్మవారి రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమి శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సమూర్తిని మేళతాళాల నడుమ ఊరేగించి ప్రత్యేకంగా ముస్తాబు చేసిన రథంలో కొలువుదీర్చి బలిహరణ ఇతరత్రా పూజల అనంతరం రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 100శాతం ఉత్తీర్ణత

**-మొదటి ద్వితీయ సంవత్సరం టాపర్లుగా బి.కావ్య, బి.జాహ్నవి**

**ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



బి.జాహ్నవి 916 (సీఈసీ) బి.కావ్యశ్రీ 470 (సీఈసీ)

ఉరవకొండ పట్టణంలో శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించింది. ప్రిన్సిపాల్ కె.ఆర్.ఎల్.జ్ఞాన ప్రసూన తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...గురుకులం మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 22 మంది ఉత్తీర్ణులుకాగా 95.6శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. సీఈసీ గ్రూప్ విద్యార్థిని బి.కావ్యశ్రీ 470/500 మార్కులు సాధించి టాపర్ నిలిచిందన్నారు. ద్వితీయ సంవత్సరంలో 20 మంది విద్యార్థినులు పరీక్షలు రాగా 20 మంది ఉత్తీర్ణులై 100శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. బి.జాహ్నవి 916/1000 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందని ప్రిన్సిపాల్ వివరించారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**-930 మార్కులతో ద్వితీయ సంవత్సరంలో టాపర్‌గా ఎం.విష్ణువరుణ్**

**-442 మార్కులతో మొదటి సంవత్సరంలో టాపర్‌గా కె.ఖలీమ**

**ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



ఎం.విష్ణువరుణ్ , హెచ్.అఖిల , వై.శ్వేత ,కె.ఖలీమ



బి.శిరీష ఎస్.స్వరూప

మండల పరిధిలోని చిన్నముష్టూ రు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించారు. శనివారం ఫలితాలు విడుదలకాగా ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి తెలిపిన మేరకు మొదటి సంవత్సరంలో 47 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణులుకాగా 36శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ద్వితీయ సంవత్సరంలో 34 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణులుకాగా 74శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి ఎం.విష్ణు వరుణ్ 930/1000 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడని తెలిపారు. బైపీసీ విద్యార్థిని హెచ్.అఖిల 907/1000 మార్కులుసాధించి ద్వితీయస్థానంలో సీఈసీ విద్యార్థిని వై.శ్వేత 719/1000 మార్కులుసాధించి తృతీయస్థానంలో నిలిచిందన్నారు. మొదటి సంవత్సరం లో ఎంపీసీ విద్యార్థిని కె.ఖలీమ 442/470 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా బైపీసీ విద్యార్థిని బి.శిరీష 383/440 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలువగా సీఈసీ విద్యార్థిని ఎస్.స్వరూప 352/500 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ వివరించారు.

## శ్రీ చిక్కనేశ్వర స్వామి ఉత్సవ ఊరేగింపు....

**కణేకల్లు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



స్వామివారి ఉత్సవాన్ని ఊరేగిస్తున్న ఆలయ కమిటి సభ్యులు.

కణేకల్లు మండల కేంద్రంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ చిక్కనేశ్వర స్వామి రతోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీ చిక్కనేశ్వర స్వామి ఉత్సవమూర్తిని ఉత్సవంపై కణేకల్లు పట్టణం ప్రధాన విధుల గుండా అంగరంగ వైభవంగా బబాణా సంచా పేలుస్తూ మేళ తాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. శ్రీ చిక్కనేశ్వర స్వామి మూల విరాట్ స్థిర ప్రతిష్ట చేశారు. కాబట్టి భక్తులే దేవాలయం దగ్గరకు వచ్చి ఆ చిక్కనేశ్వరస్వామి దర్శించుకుంటారు. ముసలి వాళ్లు కాలులేని వారు ఇంటి దగ్గరే ఉంటూ వారి కోసం దేవుడే ఉత్సవమూర్తిగా వారి ఇంటి వద్దకే వెళ్లి దేవాలయానికి రాని వారికి దర్శనమిస్తుంటాడని భక్తు విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రసాద్‌రెడ్డి, వేలూరి మరియప్ప, ముత్తుస్వామి, వీరేష్‌స్వామి, కృష్ణారెడ్డి, వెంకటేశులు, ప్రసాద్, మంజునాథ, వన్నూరుస్వామి, గోవిందు, ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన ఆటో డ్రైవర్ కూతురు

**అగళి ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



ఆటో డ్రైవర్ కూతురికి ఇంటర్ పరీక్షలో 980 మార్కులు

మండల కేంద్రమైన అగళి కి చెందిన ఆటో డ్రైవర్ మంజునాథ్ కూతురు ఈరోజు విడుదల చేసిన ఇంటర్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించిన హర్షిత పదవ తరగతిలో మంచి మార్కుల సాధించి ఆడిటీ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబరిచి విజయవాడ శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదివింది సదరు పరీక్షలో ప్రతిభ చాటింది మారుమూల ప్రాంతంలో జిల్లా కేంద్రాలకే బహు దూరంలో ఉన్న అగళి చదివి రాష్ట్రంలోనే ప్రతిభ చాటడం హర్షించదగ్గ విషయమని మండల ప్రజలు అంటున్నారు ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు అభినందనలు తెలిపారు.

